

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు
ప్రజల నుంచి అందే స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో స్పందన కార్యక్రమాన్ని కలెక్టర్, సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. తొలుత కలెక్టర్ జిల్లా అధికారులతో స్పందన అర్జీలు, కోర్టు కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్పందన యాప్ లో ప్రతిరోజు లాగిన్ అయి అర్జీలను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను విధిగా పాటిస్తూ సకాలంలో పరిష్కరించాలన్నారు. డ్వామా, మెప్మా ఎపిఎంఐపి పీడీలు వెంకట్రావు, రవీంద్ర, శ్రీనివాసులు, జడ్పీ సీఈవో బి. చిరంజీవి, తెలుగు గంగ ప్రాజెక్టు ప్రత్యేక కలెక్టర్ ఎవి సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రాజు, ఇన్‌ఛార్జి డీఈ ఓ వి ఎస్ సుబ్బారావు, మత్స్య పశుసంవర్ధక శాఖల జేడీలు నాగేశ్వరరావు, మహేశ్వరుడు, సి పి ఒ సాలెం రాజు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కనకదుర్గ భవాని, భూ సర్వే రికార్డుల ఎడి హనుమాన్ ప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, జలవనరులు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. లు కృష్ణమోహన్ రంగ వరప్రసాద్ అశోక్ కుమార్,జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, డి ఎం శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

'ఆనం' ఫ్యామిలీలో జగన్ రాజకీయం..!

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆనం కుటుంబ రాజకీయాల్లో జోక్యం పెంచారు. రాజకీయాల్లో నిన్న మొన్నటి వరకు ఒక్కటిగా ఉన్న ఆనం సోదరుల్లో ఇప్పుడు ఎవరికి వారే అన్నట్లుగా ఉంది. ఇటీవల వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి ప్రభుత్వం, పార్టీ విధానాలపై విమర్శలు చేశారు. ఆయన పార్టీ మారుతారని ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో ఆనం కుటుంబం రాజకీయాల్లో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జోక్యం చేసుకున్నారు. సోమవారం మ ధ్యాహ్నం ఆనం విజయ కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి జెడ్‌పి చైర్పన్ ఆనం అరుణమ్మ, కుమారుడు ఆనం కార్తికేయరెడ్డిని పిలిపి మాట్లాడారు. ఇటీవల కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సిఎంతో భేటీలో వచ్చిన సమస్యలు, ఆనం రామ నారా యణరెడ్డిపార్టీ మారితే పరిస్థితి విషయాలపై చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం.

○సిఎంతో ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి కుటుంబం భేటీ
○మీతోనే మా పయనమంటూ హామీ
○రూరల్ సమస్యలపైనా చర్చ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇటీవల ప్రభుత్వం, పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ప్రత్యేకంగా పిలిపించుకుని మాట్లాడారు. 45 నిమిషాలు సాగిన సమావేశంలో 20 నిమిషాలు కోటంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారని తెలిసింది. ఈ సమయంలో అనేక విషయాలు వీరిమధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఆనం విజయకుమార్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మధ్య కొంత గ్యాప్ ఉన్న విషయం తెలిసిందే. అనేక విషయాల్లో కోటంరెడ్డిపై ఆనం విజయకుమార్‌రెడ్డి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పార్టీలోనూ రెండు గ్రూపులు ఉండడం, అభివృద్ధి విషయంలో సహకారం లేకపోవడం వంటి విషయాలను మాట్లాడినట్లు తెలుస్తోంది. ప్రధానంగా నియోజకవర్గంలో ఆనం విజయ కుమార్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి జోక్యం చేసుకోవడం, అనేక వివాదాలకు కారణం అవుతున్నాయనే విషయాలు సిఎం దృష్టిలో పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామ నారాయణరెడ్డి పార్టీ, ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేయడం, టిడిపిలోకి వెళ్తారనే ప్రచారం సాగుతోన్న విష యం తెలిసిందే. ఒక వేళ రామనారాయణరెడ్డి పార్టీ మారితే జెడ్‌పి చైర్పర్సన్ ఉన్న ఆనం అరుణమ్మ, ఆమె భర్త రామనారాయణరెడ్డితో మాట్లాడకుండా సిఎం ఇతరులపై మాట్లాడడంతో ఆయనతో మాట్లాడ తారా..? ఆయనను వదిలించుకుంటారా? అనే చర్చ సాగుతోంది. ఆనం రామనారాయణరెడ్డిని వదలుకుంటే నాలుగు నియోజకవర్గాల్లో నెల్లూరు రూరల్, నెల్లూరు నగరం, వెంకటగిరి, ఆత్మకూరులో పార్టీకి కొంత ఇబ్బంది జరుగుతుందని పార్టీలోని పెద్దలు సిఎం దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డిని పిలుస్తారా ? వదులుకుంటారా ? చూడాలి.

సిఎంతో 'ఆనం' కుటుంబం భేటీ...!
ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడేందుకు ఆనం విజయకుమార్‌రెడ్డి, ఆయన సతీమణి జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ, కుమారుడు ఆనం కార్తికేయరెడ్డి ఆదివారం సిఎం కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు తాడేపల్లిలోని సిఎంతో భేటీ అయ్యారు. పలు విష యాలపై మాట్లాడుకున్నట్లు తెలిసింది. రానున్న రాజకీయ పరిస్థితులపై వీరి మధ్య చర్చసాగినట్లు సమాచారం. ఆనం విజయకుమార్‌రెడ్డి ఎటు వైపు వెళ్తారనే ప్రచారం సాగుతోంది. ఆనం సోదరులు కాంగ్రెస్‌పార్టీలో ఉన్నంత వరకు నలుగురు ఒకేతాటిపై ఉన్నారు. ఇటీవల రాజకీయాల్లో ఆనం కుటుంబంలో రాజకీయ విభేదాలు పొడచూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆనం రామనారాయణరెడ్డి పార్టీ మారితే ఆనం విజయకుమార్‌రెడ్డి పరిస్థితి ఏమిటనే విషయంపైన చర్చసా గుతోంది. ఈ విషయం సిఎంతో భేటీ సమయంలో వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్య మంత్రి, ఆనం విజయ

తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆనం విజయకుమార్‌రెడ్డి, ఆయన సతీమణి, జెడ్‌పి చైర్‌పర్సన్ అరుణమ్మ, కుమారుడు కార్తికేయరెడ్డి

మీతోనే ఉంటానని చెప్పా..
సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు నేను, మా కుమారుడతో కలిసి సోమవారం ముఖ్యమంత్రితో కలిశాం. అనేక విషయాలు చర్చించాం. ఇది కుటుంబ భేటీ మాత్రమే. జిల్లాలో రాజకీయ పరిణామాలు ఏం జరిగినా నేను మీతోనే ఉంటానని మాత్రం చెప్పాం. మా కుటుంబం జగన్‌మోహన్‌రెడ్డితోనే ఉంటుంది.
- ఆనం విజయకుమార్‌రెడ్డి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కెవిపిఎస్ నాయకులు

దళితులపై దాడులను అరికట్టాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-నెల్లూరు
జిల్లాలో దళితులపై అగ్రవర్ణాలకు చెందిన వారు వరుస దాడులకు పాల్పడుతున్నారని, ఈ దాడులపై కలెక్టర్ స్పందించి అరికట్టడంతోపాటు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆత్మస్థైర్యాన్ని నింపాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ కోరింది. సోమవారం స్పందన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబును కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ అధికార పార్టీ నాయకుల వేధింపులతో కావలి రూరల్ ముసునూరు లో దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య, కడనూతలలో పైడి హర్ష ఆత్మహత్య చేసుకున్నారన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళ ఐఓసీ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజ పై అదే మండలానికి చెందిన బాడుగులపాడు వైసిపి నాయకులు మహేష్ నాయుడు తన ట్రిప్పర్ కు డీజల్ అప్పు పోయే లేదంటూ కులం పేరుతో దూషింస్తూ రాడ్లు, మరణాయుధాలతో విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డారన్నారు. కులం పేరుతో దూషించి మారణాయుధాలతో దాడి చేసిన మహేష్ నాయుడు పై అట్రాసిటీ కేసు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జి సుధీర్, నాయకులు ముత్యాల నాగయ్య, ఎన్ మోహనరావు, కే పెంచల నరసయ్య, శివాజీ బోధి, తేజ తండ్రి జీ. మాల కొండయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పేదలకు మేలు
మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

ప్రజాశక్తి - పొదలకూరు
సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక డిఎస్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం డాక్టర్‌వైఎస్ఆర్ చిరునవ్వు పేరుతో భాగంగా కోల్గేట్ - పామోలివ్ అసోసియేషన్ సోమవారం చేపట్టిన బ్రైట్ స్మైల్.. బ్రైట్ ఫ్యూచర్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. తొలుత ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం దంత ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. దంతాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు డాక్టర్ వైఎస్ఆర్ చిరునవ్వు పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని తొలుత సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన కోల్గేట్ కంపెనీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.కోల్గేట్ కంపెనీ ఎండి ప్రభా నరసింహన్, రాష్ట్ర ఆరోగ్య ప్రత్యేక కార్యదర్శి నవీన్ కుమార్, ఏపీ డెంటల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పూనం శర్మ, ఏపీ డెంటల్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీటీసీలు గుంటి శ్రీనివాసులు, బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సనత్ కుమార్, మండల వైకాపా నాయకులు గొగిరెడ్డి గోపాల్ రెడ్డి, వేణుంబాక చంద్రశేఖర్ రెడ్డి, బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, మూలి సతీష్ కుమార్ రెడ్డి, సోమా భాస్కర్ పాల్గొన్నారు.

గిరిజన కుటుంబాన్ని ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు
రూరల్ మండలం కొత్తవెల్లంటిలో గిరిజన కుటుంబానికి ఐటిడిఏ విభాగం నుంచి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక దర్గామిట్ట ప్రాంతంలోని ఐటిడిఎ కార్యాలయంలో ప్రాజెక్టు డైరెక్టర్‌ను కలిసి గిరిజన కుటుంబ స్థితిగతులను వివరించారు. ఆయన మాట్లాడుతూ కొత్త వెల్లంటిలోని గిరిజన కులాలకు చెందిన తిరివీధి బాబు, కుమార్తె శ్రీవళ్లి, జెడ్‌పి పాఠశాలలో 4వ తరగతి చదువుతుండేదన్నారు. గత నెల 28వ తేదీన తండ్రి తిరివీధి బాబు కుమార్తె శ్రీవళ్లి ఇద్దరు ద్విచక్రవాహనంలో చెర్లోవంగల్లులో వెళ్తున్న సమయంలో వరదాపురం ప్రాంతంలో తాటిపర్తి పంచాయతీ సచివాలయానికి సంబంధించిన ట్రాక్టర్ ఢీ కొని శ్రీవళ్లి మృతి చెందిదన్నారు. వరదాపురం ప్రాంతంలో రోడ్డు మలుపు వద్ద నిర్లక్ష్యంగా ట్రాక్టర్‌ను నడపడం వల్ల ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు.

ఐటిడిఎ పీడీతో చర్చిస్తున్న నాయకులు

ఈ ట్రాక్టర్‌కు కనీసం నెంబరు కూడా లేదన్నాడు. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఆల్లూరి తిరుపాలు , సిపిఎం మండల కమిటీ సభ్యులు ముత్యాల నగయ్య,పుడిపర్తి జనార్దన్ ,గంప సుధీర్, మృతురాలి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో పారిశుధ్యం మెరుగుపరిచి ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా కాపాడాలంటూ కార్పొరేషన్ కమిషనర్ హరితకు డివైఎఫ్ఐ నగర కమిటీ వినతిపత్రం అందజేసింది. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమానికి హాజరైన డివైఎఫ్ఐ నగర కమిటీ బృందం ఈ మేరకు కమిషనర్‌కు విజ్ఞప్తి చేసింది. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ . పారిశుధ్యాన్ని మెరుగుపరచడంలో నగరపాలక సంస్థ వైఫల్యం చెందిందన్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. భగత్ సింగ్ కాలనీ ,జనార్దన్ రెడ్డి కాలనీ,గాంధీ గిరిజన కాలనీ ప్రజలు విష జ్వరాలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్పందించి పారిశుధ్యాన్ని మెరుగు పరచి ప్రజారోగ్యాన్ని కాపాడాలన్నారు.డివైఎఫ్ఐ సభ్యులు జగదీష్ ,శేఖర్ పాల్గొన్నారు.

17 నుంచి దశలవారీ పోరాటం

నెల్లూరు :ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 22 వరకు జగనన్న ఇల్లు, టిడ్కో గహాలకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటం చేస్తాం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆవుల శేఖర్, వెంకట్రావు పేర్కొన్నారు. సోమవారం సంతపేటలోని సిపిఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. నాయకులు ఆవుల శేఖర్, ఆర్ వెంకట్రావు మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమణయ్య పాల్గొన్నారు.

'స్పందన' ఫిర్యాదులకు పరిష్కారం : ఎస్పి

నెల్లూరు : పోలీసు స్పందన కార్యక్రమంలో బాధితుల నుంచి అధికారులు స్వీకరిస్తున్న ఫిర్యాదుల పరిష్కారం లభిస్తున్న తీరును వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఎస్పి సిహెచ్ విజయరావు పరిశీలించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులనుద్దేశించి ఎస్పి మాట్లాడుతూ స్పందన ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులకు గల కారణాలు తెలుసుకొని, తగు సూచనలు చేసి పరిష్కార మార్గాలు దిశానిర్దేశం చేశారు.

సిపిఐ నిరసన

నెల్లూరు :ఆమంచర్ల పంచాయతీ పరిధిలోని ఎస్సి,ఎస్టి,బిసి తదితర కులాలకు చెందిన 600 ఎకరాల భూమిని తిరిగి వారికి అప్పగించాలంటూ కలెక్టరేట్ ఎదుట ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బాధితులు నిరసన ప్రదర్శన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, రామరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నందిపోగు రమణయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్ , ఆమంచర్ల ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు అందని వైద్య సేవలు

తోటపల్లిగూడూరు : మండలంలోని కోడూరు పంచాయతీ మజారా గ్రామమైన మహాలక్ష్మి పురంలో ప్రభుత్వం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేసింది. ఈ ఆరోగ్య కేంద్రం పరిధిలో చెన్నపల్లిపాలెం, మహాలక్ష్మి పురం, ముత్యాలతోపు పట్టపుపాలెం తదితర గ్రామాలు వున్నాయి. పేదలకు ఆరోగ్య కేంద్రం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అయితే ఈ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ఉందన్న విషయం ఎవ్వరికీ తెలియలేదు. దీంతో ఈ ప్రాంతాల ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు దూరంలో వున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు వెళ్లాల్సిన వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతధికారులు ఇక్కడ ఏర్పాటు చేసిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించి, మెరుగైన వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రంలోని మండలంలోని గర్భవతులు అందరికీ ప్రత్యేక వైద్య పరీక్షలు సోమవారం నిర్వహించారు. స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మారుతీ రావు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భవతులు నెల నెల ఆసుపత్రికి వచ్చి వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. రక్తహీనత ఉన్న గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలని డాక్టర్ సూచించారు. స్థానిక వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-రాపూరు :పట్టణంలో టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు శ్రీ కురుగొండ్ల రామకష్ణ అధ్యక్షత వహించారు. మండల అధ్యక్షులు దండోలు వెంకటేశ్వర్‌రెడ్డి,టిడిపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

సమస్యలకు పరిష్కారం చూపాలి : మానుగుంట

ప్రజాశక్తి -కందుకూరు
సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిసు _న్నామని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. సోమవారం మండలంలోని మహదేవపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎంఎల్ఎ మహీధర్ రెడ్డి నిర్వహించారు. సచివాలయ సిబ్బంది సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన కోరారు. ప్రజలు అనేక సమస్యలు దృష్టికి తీసుకువస్తున్నారని ఆ సమస్యలన్నింటినీ పూర్తిస్థాయిలో పరిష్కారం చేసే దిశగా సచివాలయ సిబ్బంది పని చేయాలని సూచించారు. సమస్యలు తమకు పట్టవనే నిర్లక్ష్యంగా వదిలేస్తే తాను చూస్తూ ఊరుకోనని కచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను 98శాతం పరిష్కరించినట్లు తెలిపారు. మహాదేవపురం తాను తిరిగి మళ్లీ వచ్చేసరికి ప్రజలు చెప్పిన సమస్యలను పరిష్కారం చేసినట్లు తనకు చూపించాలని కోరారు. మహదేవపురం బీసీ కాలనీలో ఇంటింటికి తిరుగుతున్న సందర్భంలో రేషన్ కార్డులో తప్పులు, పెన్షన్ల మంజూరు గురించి అడిగారు. సైడ్ కాలవలు నిర్మించమని కూడా అడిగారు. తహశీల్దార్ డి సీతారా మయ్య ,ఎంపీపీ ఇంటూరి సుశీల ,మహదేవపురం సర్పంచ్ కె పద్మ ,ఉప సర్పంచ్ నల్లూరి వెంకటేశ్వర్లు ,సర్పంచ్‌లు ఆవుల మాధవరావు, కుమ్మరి బ్రహ్మయ్య,వీర మల్లి శీను, వైసీపీ నాయకులు గంగవరపు బ్రహ్మయ్య ,ఇంటూరి హరిబాబు ,గొల్ల శ్రీనివాసరావు, తొట్టెంపూడి శ్రీనివాసరావు, ఇంటూరి మాధవరావు ,ఎవసంతరావు , పణిదపు రోశయ్య, సూరం వేణుగోపాల రెడ్డి ఉన్నారు.

వైసిపి విజయం ఖాయం : కాకాణి

ప్రజాశక్తి -పొదలకూరు : దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో రాష్ట్రంలో 2024లో జరిగే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన మహా సంకల్ప పాదయాత్ర నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పొదలకూరులో సోమవారం వైసిపి నాయకులు, అభిమానులు వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన తొలుత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. పొదలకూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వి. చంద్రశేఖర్ రెడ్డి, సోమా అరుణ, పొదలకూరు సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, వావింటపర్తి సర్పంచ్ నెట్టెం కష్ణయ్య నాయుడు, పొదలకూరు ఎంపిటిసిలు గుంటి శ్రీనివాసులు, వైకాపా నాయకులు బచ్చల సురేష్ కుమార్ రెడ్డి, గోగిరెడ్డి గోపాల్ రెడ్డి, పెదమల్లు రమ ణారెడ్డి, సోమా భాస్కర్, మూలి సతీష్ కుమార్ రెడ్డి, షేక్ ఖాదర్ పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -కందుకూరు : మహాజన సోషలిస్టు పార్టీ కందుకూరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశమం సోమవారం ఆంధ్రకాలనీలో జరిగింది. ఈ సమావేశానికి మహాజన సోషలిస్ట్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల దేవదాసు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి ప్రకాశం జిల్లా సమన్వయకర్త ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడారు.రం ఎంఎస్‌పి కందుకూరు, గుడ్లూరు మండలాల కన్వీనర్లుగా వర్ల బ్రహ్మయ్య, రావినూతల ముత్తు, గౌడి పేరు కష్ణ మాదిగలను ఎన్నుకున్నారు. ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు, ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు నరసింగరావు, జడ రాములు, పీటర్, కిట్టు , శరత్ కోటి ,మాధవ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి -పొదలకూరు :క్రీస్తు శేషులు కాకాణి రమణారెడ్డి స్మారకార్థం, స్థానిక వినాయక షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 6, 7, 8 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగిన ఐదు జిల్లాల స్థాయి ఓపెన్ క్యాటగిరి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పొదలకూరు జట్టు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ, తతీయ స్థానాలను గూడూరు, తిరుపతి జట్లు నిలిచాయి. చతుర్ధ స్థానాన్ని గూడూరు జట్టు సాధించింది. వెటరన్ 40 ప్లస్ విభాగంలో మొదటి నాలుగు స్థానాలను గూడూరు, నెల్లూరు, పొదలకూరు జట్లు గెలుచుకున్నాయి. వెటరన్ 50 ప్లస్ విభా గంలో ప్రథమ, ద్వితీయ, తతీయ, చతుర్ధ స్థానాలను నెల్లూరు, పొదలకూరు జట్లు సాధించాయి. విజేతలకు వినాయక షటిల్ క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఊకోటి లక్ష్మీనారాయణ, బీపీ నారాయణరెడ్డిలు బహుమతులను అందజేశారు. ముగింపు సమావేశంలో పొదలకూరు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి, వినాయక షటిల్ క్లబ్ ప్రతినిధులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వైసిపి సంబరాలు

రాపూరు :తిరుపతి జిల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా సిద్ధవరం గ్రామ వైసిపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. కలపాటి మధు సుధన్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు కలపాటి మధు సుధన్ రెడ్డి ,మురాంరెడ్డి రామిరెడ్డి, కోటంరెడ్డి రమేష్ రెడ్డి, మదురు వేణు, మోడుబోయేన బలకష్ణయ్య ఉన్నారు.

రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పట్టణంలోని ఓవి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జికె ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి సోమ వారం ప్రారంభించారు. నూతన హంగులతో గొర్రెపాటి రామారావు ఏర్పాటు చేసిన జికె రెస్టారెంట్ ప్రజలకు అన్ని విధాల ఉపయోగపడుతుందని మహీధర్ రెడ్డి తెలిపారు. కందుకూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, జికె ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత గొర్రెపాటి రామారావు పాల్గొన్నారు.

ఆటల పోటీలు

గుడ్లూరు :ఐద్వా, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 14న గుడ్లూరు లోని వైఎస్ఆర్ కళాశాల వద్ద ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ప్రజా సంఘాల నాయకులు సోమవారం తెలిపారు.ఈ ఆటల పోటీల్లో పాల్గొని విజేతలకు బహుమతులు పంపిణీ చేయనున్నారు. సాంప్రదాయ పద్ధతిలో జరిగే ఆటల పోటీలు నిర్వహించడానికి నిర్ణయించారు. స్థానిక ఉన్నత పాఠశాల దగ్గర నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జి వెంకటేశ్వర్లు నేతత్వంలో పాటల పోటీలు నిర్వహణపై ప్రజాసంఘాల నాయకులకి సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రజా సంఘాల నాయ కులు ఎస్ విజయలక్ష్మి ,ఎంజాలయ్య ,జి మల్లికార్జున ,కే మాల్యాద్రి, బాలకోటయ్య, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రాపూరు :పట్టణం లోని సివికె జూనియర్ కాలేజీలో విద్యార్థులకు, మహిళలకు ఎస్ఎస్ఆర్ నాయుడు అధ్వర్యంలో ముగ్గులపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలలో గెలు పొందిన వారికి బహుమతులు అందజేశారు.

విశ్రాంత ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి -కందుకూరు :విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ల కోసం ధర్నా చేయవలసిన దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలో ఏర్పడిందని విశ్రాంత ప్రధానో పాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావులకొల్లు వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తహశీల్దార్ ప్రాంగణంలో నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కందుకూరు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. అనంతరం ఏటీవో శ్రీరామ ప్రగతికి వినతి పత్రం అందజేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చిమ్మిరి నర్సింహం, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ రాంబాబు, కోశాధికారి శ్రీనివాసులు, నజీర్, మాల్యాద్రి, విశ్రాంత ఎస్సై చెన్నయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : చంద్రబాబు సభలో మతిచెందిన కుటుంబాలకు రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉన్నం నళినీ దేవి ఒక్కో కుటుం బానికి రూ25, 000లు సహాయాన్ని సోమవారం అందజేశారు. వారి కుటుంబాలను ఆమె కలిసి స్వయంగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ తన వంతు సహాయంగా రామయ్య ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ. 25 వేలు సహాయం అందిస్తున్నానని తెలిపారు.

ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలు

నెల్లూరు : ప్రభుత్వ ఉద్యోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు వైద్యాధికారులను కోరారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్) క్రింద ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీర్ఘకాలిక వ్యాధుల ఔట్ పేషంట్ విభాగాన్ని ఆయన ప్రారంభించారు.ఆసుపత్రి అభివద్ధి సొసైటీ సమన్వయకర్త లక్ష్మీ సునంద, సభ్యులు, పలువురు ప్రొఫెసర్లు పారామెడికల్, నర్సింగ్, ఫార్మసీ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

'ఇంటూరి' దాతృత్వం

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని పెదపవని గ్రామానికి చెందిన షేక్ రహీమూన్ అనే నిరుపేద వద్ధురాలు గ్రామంలోని హైస్కూల్ వద్ద రోడ్డు పక్కన కాయలు, తిను బండారాలు అమ్ము కుంటూ జీవిస్తోంది. ఆర్థిక ఇబ్బందులతో సతమవు తమవుతున్న వద్ధురాలి పరిస్థితిని తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆమెకు తోపుడుబండి అందజేసి ఔదార్యం చాటుకున్నారు. రహీమూన్ దంపతులు నాగేశ్వరరావుకి కతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, పట్టణ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, షేక్ మాబాషా, షేక్ పెదబాబు, షేక్ జిలాని బాషా, షేక్ బుజ్జి, మెడికల్ బాబు, షేక్ సున్నా, సుల్తాన్ బాషా, మజాహర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గములోని బ్రాహ్మణుల అభివద్ధికి తనవంతు కషి చేస్తానని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి తెలిపారు. స్కంధపురి బ్రాహ్మణ సేవాసమితి నూతన కార్యవర్గం సోమవారం ఉదయం కలిసింది. ఈ సందర్భముగా మహీధరరెడ్డి మాట్లాడుతూ గతంలో వలె సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. అధ్యక్షులు ఇప్పగుంట నాగరాజారావ్, ఉపాధ్యక్షులు దీక్షతులు, సహాయ కార్యదర్శి నాగరాజు, కోశాధికారి మోహన్, కార్యవర్గసభ్యులు సురేష్, శ్రీనివాసరావు, శేషగిరిరావు, సాయిరాం పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు :జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులపై దాడులు అధికమయ్యాయి అనడానికి సాక్ష్యం డిసెంబర్ 31న దగదర్తి మండలం ఉలవపాళ్ళ గ్రామం హైవే దగ్గర పెట్రోల్ బంకులో పనిచేస్తున్న గోచిపాతల తేజ పై జరిగిన సంఘటనే నిదర్శనమని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఆరోపించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మోషే మాట్లాడారు. గోచిపాతల తేజపై దాడి చేయడమే కాకుండా కులం పేరుతో దూషించిన వైసిపి ఎంపిటిసి మహేష్ నాయుడుపై తఅట్రాసిటీ చట్టంతో పాటు హత్యాయత్నం కేసు కూడా నమోదు చేయాలన్నారు. తేజ కుటుంబానికి భద్రత కల్పించాలని కోరారు. టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో 10న కావలి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించ తలపెట్టిన "దళితులపై దమనకాండ" నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఎస్సి సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , కందుకూరు పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు పులి నాగరాజు, పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యని ర్వాహక కార్యదర్శి లింగాబత్తిన మాల్యాద్రి, నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి దువ్వూరి రమేష్ చంద్ర, కార్యనిర్వాహక కార్యదర్శి మాల్యాద్రి పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరణలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి -ఉలవపాడు : సిఐటియు అఖిలభారత మహాసభలు జనవరి 18నుంచి 22వరకు బెంగుళూరులో జరగనున్న నేపథ్యంలో ఈ నెల10వ తేదిన అన్నీ పట్టణ, మండల కేంద్రాలు ,పారిశ్రామిక ప్రాంతాలలో సిఐటియు జెండా ఆవిష్కరణలు చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో శింగరా యకొండ ఆటో స్టాండ్ లో మన సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగు తుందని సిఐటియు ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్‌డి గౌస్ భాషా, సిఐటియు ఉలవపాడు మండల అధ్యక్షులు జీ వాకాలతారెడ్డి తెలిపారు. జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు జీవీబీకుమార్ పాల్గొంటారు.

సంక్రాంతి సంబరాలు

కందుకూరు : టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. కళాశాలలోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు సంబరాలలో పాల్గొని కేరింతలు వేశారు. కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు తోరణాలు కట్టి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి, భోగి మంటలు వేసి, సంక్రాంతి పండగ విశిష్టతను తెలిపేలా చేశారు.

బిఎంఆర్‌ను విమర్శించే హక్కు లేదు

ప్రజాశక్తి-అల్లూరు : రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావును విమర్శించే నైతిక హక్కు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు లేదని వైసిపి నాయకులు బీద రమేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. వైసిపి నాయకులు కొండూరు శీనయ్య మాట్లాడుతూ తమ నాయకుడిపై అవాకులు చవాకులు పేలితే సహించబోయేది లేదని హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా ఎంతమంది వచ్చినా అందర్నీ ఆదరించి సహాయ సహకారాలు అందించే గొప్ప మనసున్న వ్యక్తి మస్తాన్ రావు అంటూ కొనియాడారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఎంపిటిసి కొండూరు వాసు, సర్పంచ్ రంజిత్‌కుమార్, ఎంపిపి శిరీష, వెంకయ్య తదితరులున్నారు.

గృహ నిర్మాణాలు మరింత వేగవంతం

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరులో జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు నాయకులతో సోమవారం సమావేశమయ్యారు. ఎంపిడిఒ పి.సుబ్రహ్మణ్యం ఎంఇఒ వసంతకుమారి, హౌసింగ్ అబ్జర్వర్ ఎఇలు పి. సురేష్ కుమార్ ఎ. రమేష్, ఎపిఎంఎస్ రుక్మిణి, సర్పంచ్ ఎన్ కామాక్షి, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ, ఎంపిటిసి ఎన్ ప్రతాప్, నాయకులు సునీతమ్మ, తిరుపతయ్య, పి.రవి పాల్గొన్నారు.

పరస్పర సహకారంతో గ్రామాలు అభివృద్ధి

ప్రజాశక్తి-అల్లూరు : గ్రామస్తుల పరస్పర సహకారంతో గ్రామాల అభివృద్ధికి పూలబాట వేయాలని ఎంపిపి దర్శిగుంట శిరీష పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పురిణి, ఇస్కపల్లి సచివాలయం వద్ద గ్రామ సభను ఏర్పాటు చేసి అనేక విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని వివరించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డి పెంచల వీరేంద్ర, సర్పంచ్ పాటి రంజిత్‌కుమార్, ఎంపిటిసి వాసు, బీద రమేష్ యాదవ్, దర్శిగుంట వెంకయ్య, సచివాలయ కన్వీనర్ శీనయ్య, పంచాయతీ కార్యదర్శి మురళి కృష్ణ తదితరులున్నారు.

దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామంలో నివసిస్తున్న నిరుపేద గిరిజన కుటుంబాలకు కావ్య సతీష్‌నాయుడు యువసేన ద్వారా కావలి రూరల్ సిఐ రాజేష్ చేతులమీదుగా 200 కుటుంబాలకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ రాజేష్ మాట్లాడుతూ నిరుపేద గిరిజన కుటుంబాలను గుర్తించి చలికాలంలో వారికి దుప్పట్లు అందజేయడం అభినందనీయమని తెలిపారు. కొండ బిట్రగుంట సర్పంచ్ శ్రీరామ్ గోపాల్, గ్లోబల్ విద్య సంస్థల అధినేత దామోదర్ నాయుడు, పిట్ట ప్రత్యూష్, గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, జె.కనకయ్య, జె.అశోక్ పాల్గొన్నారు.

అనాథ చిన్నారికి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పేద పిల్లలకు విద్య వైద్యం సంరక్షణ విభాగం ద్వారా సంరక్షణ తీసుకున్న తల్లి లేని చిన్నారి షేక్.నస్రీన్ పుట్టినరోజు వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, ఉపాధ్యక్షుడు గంధం ప్రసన్నాంజనేయులు, సంస్థ గౌరవ సభ్యులు ఎంపిఎన్ ప్రసాద్ రావు, చిన్నారి తల్లి ఆయేషా, కుట్టు శిక్షణ కేంద్రములోని మహిళలు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయం నాల్గవ తరగతి సిబ్బందికి ఎంపిడిఒ సి.శ్రీనివాసులు నూతన దుస్తులు పంపిణీ చేశారు. సోమవారం ఆయన తన స్వంత ఖర్చులతో కార్యాలయంలోని ముగ్గురు నాల్గవ తరగతి సిబ్బందికి, ఆఫీసుకు శుభ్రపరిచే స్వీపర్‌కు సంక్రాంతి పండుగ సందర్భంగా తన కార్యాలయంలో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. విస్తరణ అధికారి టి.ఉషారాణి, సీనియర్ సహాయకులు ప్రసాద్, ప్రదీప్ కృష్ణ, తదితరులున్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ఎస్‌జివి కండ్రికలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ముగింపునకు నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలం ఎస్‌జివి కండ్రికలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన రఘు, జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, ఎస్‌జివి కండ్రిక సర్పంచ్ ఉప్పాల మాచర్ల, జక్కేపల్లి గూడూరు సర్పంచ్ బండ్లసురేష్ గౌడ్, ఎపి కండ్రిక సర్పంచ్ బత్తల శీను, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారాలు

ప్రజాశక్తి-కావలి : ఎల్డర్స్ క్లబ్‌లో సోమవారం ఎల్డర్స్ ఆత్మీయ సత్కారాలు నిర్వహించారు. 6, 7 తేదీలలో గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్ అథ్లెట్స్ పోటీలలో రన్నింగ్, వాకింగ్, జావలిన్ త్రో, డిస్కస్ త్రో, హామరిన్ త్రోలలో బంగారు, రజత, పతకాలను అభినందన పత్రాలను సాధించుకుని వచ్చి కావలి ప్రతిష్టను రాష్ట్రంలో చాటిన 80 ఏళ్ల క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి. బాలకొండయ్య, జాయింట్ సెక్రటరీలు 68, 56 ఏళ్ల పార్వతీ శంకర్, గద్దె వెంకటేశ్వర్లు, సభ్యురాలు వరలక్ష్మిలకు ఎల్డర్స్ క్లబ్ శాలువాలు, పూలబొకేలు, ఫలాలతో సత్కరించింది. మాస్టర్స్ అథ్లెట్ పలు స్వర్ణపతకాలను ఇంటర్నేషనల్ నేషనల్ పోటీలలో సాధించిన పూర్వపు జవహర్ భారతి పి.డి.వై.కోటేశ్వరమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి, క్రీడల వల్ల అన్ని వయసుల వారికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. సభాధ్యక్షత వహించిన క్లబ్ అధ్యక్షులు జెబిఎం నాయుడు, ఉపాధ్యక్షులు గోపీకృష్ణ, సి.శారద, సెక్రటరీ సుమతీలత కోశాధికారి విద్యాసాగర్‌లు విజేతలను అభినందిస్తూ మాట్లాడి, క్లబ్ తన సేవలను కావలిలో విస్తరిస్తుందని తెలిపారు. ఎస్.రామచంద్రరావు ప్రార్థన చేశారు.

నానో యూరియాతో రైతులకు ఊరట

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ఇఫ్కో కంపెనీ ద్వారా తయారు చేయబడ్డ నానో యూరియా ద్రావణం నాణ్యతా ప్రమాణంలో ధీటుగా ఉండి రైతులకు ఎంతో ఉపయోగకరమని ఇందుకూరుపేట ఎడిఎ రాజకుమార్ పేర్కొన్నారు. సోమవారం ఇందుకూరుపేట జగదేవిపేట గ్రామాలలో పొలాలను ఆయన సందర్శించారు. కెవికె శాస్త్రవేత్త విజయ్ కుమార్ మాట్లాడుతూ కొబ్బరి తోటలో ఉన్నటువంటి సర్పిలా కారతెల్ల దోమ మరియు రైనోబిటాల్ పురుగు నివారణకు తీసుకోవలసిన చర్యలను తెలియజేశారు. కార్యక్రమంలో ఇఫ్కో ప్రతినిధి లక్ష్మీనారాయణ, గ్రామ వ్యవసాయ నాయకులు నవీన్, సుజాత, పలువురు రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప యాత్ర సంబరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర నాలుగు సంవత్సరాల విజయోత్సవ సంబరాలను ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కేకును కట్ చేశారు. సోమవారం స్థానిక ట్యాంక్ బండ్ సమీపంలోని వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి నాలుగు సంవత్సరాల విజయోత్సవ సంబరాలను కేకును కట్ చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్‌రెడ్డి, ఎంపిటీసీ గొల్లపల్లి తిరుపతి, సర్పంచ్‌లు కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, గౌస్ మొహిద్దీన్, కృష్ణ, తిరుపతి, ఉప సర్పంచ్ ముర్తుజా హుస్సేన్, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి యస్థాని, మాజీ మండల కన్వీనర్ మూలే సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి నాగేంద్ర, మండలాల కన్వీనర్లు వాసుపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, అంద్రా బాలగురువారెడ్డి, ఎంపిటిసి ఎస్తేరమ్మ, వైసిపి నాయకులు వీరారెడ్డి, కల్లూరు కృష్ణారెడ్డి, సంజీవ రాజు, యువ నాయకులు బీటెక్ రవి పాల్గొన్నారు.

'యువశక్తి'కి తరలిరావాలి

ప్రజాశక్తి-కావలి : జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో నిర్వహించే యువశక్తి.. మన యువత.. మన భవిత.. కార్యక్రమానికి జనసైనికులు, యువకులు తరలి రావాలని జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నేపల్లి రుషికేష్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో వారు ముందుగా పవన్‌కళ్యాణ్ నిర్వహించే యువశక్తి కార్యాక్రమం బ్రోచర్‌ను రిలీజ్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జనసైనికులు గాదం రవికుమార్, నాగార్జున, రామకృష్ణ, దేవకిరణ్, వెంకయ్యబాబు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని పల్లిపాడు డైట్ కళాశాల ఆవరణంలో బసవరామ తారక మూవీ టెస్ట్ ఫౌండర్ జనా గిరిబాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాల్లాపాక అనురాధ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ తల్పగిరి రంగనాయక స్వామి దేవాలయ చైర్మన్ సుధాకర్, టిడిపి సీనియర్ నాయకులు మునగాల రంగారావులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జనవరి 9న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రతి ఏటా బసవతారకం క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న జనా గిరిబాబును అభినందించారు. కార్యక్రమంలో కుడుముల చిరంజీవి, మధు, క్రీడాకారులు, బసవతారకం మెమోరియల్ ట్రస్ట్ మెంబర్స్ పాల్గొన్నారు.

'చలో కావలి'కి అనుమతుల్లేవు : డిఎస్‌పి

ప్రజాశక్తి-కావలి

కావలిలో కొన్ని రాజకీయ పార్టీలు మంగళవారం "చలో కావలి" అనే కార్యక్రమం పెట్టాయని, కానీ చలో కావలి కార్యక్రమానికి ఎవ్వరికీ కూడా పర్మిషన్ ఇవ్వలేదని, అందువల్ల ఈ కార్యక్రమాన్ని మానుకోవాలని కావలి డిఎస్‌పి వెంకటరమణ హెచ్చరించారు. కావలిలో 10వ తేదీన "చలో కావలి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు ప్రకటించి ఉన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పొలిటికల్ పార్టీలు దళితులకు న్యాయం జరుగలేదని సాకుతో "చలోకావలి" కార్యక్రమం ఏర్పాటు చేశారని, వారికి పోలీసు అధికారుల నుండి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. అధికారులు దళితులై ఉండికూడా దళితులపై దాడులు జరుగుతున్నాయని కొన్ని రాజకీయ పార్టీలు బహిరంగంగా విమర్శిస్తున్నాయని, ఏదైనా కేసులో న్యాయం జరుగకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు. అంతేగాని దాన్ని సాకుచూపి శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే సరికాదన్నారు. పర్మిషన్ లేదు కాబట్టి ఎవరూ కార్యక్రమానికి రావద్దని తెలిపారు. అలా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో కావలి 1వ పట్టణ, రూరల్ మండల సి.ఐ.లు శ్రీనివాసులు, రాజేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి.వెంకటరమణ

బిఎల్‌ఒ విధుల నుంచి తొలగించాలి

- సంక్షేమ విద్యా సహాయకులు వినతి

ప్రజాశక్తి-వరికుంటపాడు : బిఎల్‌ఒ విధులు తమకు కేటాయించినందు వల్ల పని ఒత్తిడి పెరిగిందని, దానివల్ల చాలా ఇబ్బందులకు లోనవుతున్నామని బిఎల్‌ఒ విధుల నుంచి తమను తప్పించాలని మండల సంక్షేమ విద్యా సహాయకులు తహశీల్దార్ హమీద్‌కు సోమవారం రాతపూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హమీద్ మాట్లాడుతూ ఈ వినతి పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్‌కు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్లు కొండప నాయుడు, ప్రసన్న, వెంకయ్య బాబు, నారాయణ, హసనయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెనుదిరిగిన ప్రభుత్వ తాయిలాలు..

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ మద్దతుతో తూర్పు రాయలసీమ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థి పంపించిన మిఠాయి తాయిలాలు ఉపాధ్యాయుల వ్యతిరేకించడంతో వెనుదిరిగాయి. సోమవారం సీతారామపురం, ఉదయగిరి, వింజమూరు, ఆత్మకూరు తదితర మండలాలకు గానూ పోటీ చేస్తున్న పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఓ ప్రయివేట్ సంస్థ అధిపతి తన సిబ్బందితో మిఠాయిలను తాయిలాలుగా పంపారని, యుటిఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని మండలాల ఉపాధ్యాయులు మూకుమ్మడిగా తిరస్కరించారు. ప్రభుత్వ అభ్యర్థి చంద్రశేఖర్ రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇవ్వమని వారి సిబ్బంది కోరగా అలా అడిగిన వారికి ఒక్క ఛాన్స్ ఇచ్చి అష్ట కష్టాలు పడుతున్నామని ఆవేదన చెందుతూ ఇక ఇవ్వలేమని తేల్చి చెప్పారు. చేసేదేమీ లేక వచ్చిన సిబ్బంది తెచ్చిన గిఫ్టులతో వెనుదిరిగారు.

ప్రజాశక్తి-సీతారామపురం : వైసిపి మద్దతుతో తూర్పు రాయలసీమ టీచర్ ఎంఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బందిలోని కొందరు సోమవారం మండలంలోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కలిసి మిఠాయిలను తాయిలాలను పాఠశాలల ఉపాధ్యాయులు తిరస్కరించడంతో ఎంఎల్‌సి అభ్యర్థి సిబ్బంది వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖర్‌రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇవ్వమని సిబ్బంది కోరగా అలా అడిగిన వారికి ఒక్కఛాన్స్ ఇచ్చి అష్ట కష్టాలు పడుతున్నామని ఇక ఇవ్వలేమని తేల్చి చెప్పారు. ఇక చేసేది లేక సిబ్బంది రిటర్న్ గిఫ్టులు తీసుకుని పలాయనం చిత్తగించారు.

ప్రవాస భారతీయుని సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చాబోలు గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు దుగ్గిరెడ్డి కృష్ణప్రసాద్‌రెడ్డి ఎందరో అభాగ్యులకు నిస్వార్ధంగా సేవలందించి వారి హృదయాలలో చిరస్థాయిగా స్థానం పొందారు. దీంతో ఆయన సేవలు ప్రశంసనీయమని మండలప్రజలు కొనియాడుతున్నారు. సివిల్ ఇంజినీయరింగ్, 20 దేశాలలో కన్సల్టెంట్‌గా రాణిస్తూ ఎన్నో సాంఘిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ మన్ననలు పొందారు. సోమవారం కృష్ణప్రసాద్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి సార్ధకత కోసం సొంత మండల ప్రజలకు నిరంతరం సేవ చేయాలన్న తపన తనలో ఉండేదన్నారు. తన తండ్రి పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తూ సంతృప్తికర జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గ్రామీణ ప్రజలకు ఆరోగ్యమైన జీవితాన్ని ఇవ్వాలని చాబోలులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్యప్రదాతగా నిలిచారు. ప్రతి యువతను క్రీడల్లో భాగస్వాములను చేస్తూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించి అధునాతన బహుమతులను అందజేస్తూ వచ్చారు. అపర దాన కర్ణుడిగా దయనీయ స్థితిలో ఉన్న కుటుంబాలకు అన్నీ తానై వైద్యం, విద్యకు తనవంతు సహాయసహకారాలు అందిస్తూ ప్రతి కుటుంబాన్ని ఆదుకున్న గొప్ప వ్యక్తి కృష్ణప్రసాద్‌రెడ్డి అని మండల ప్రజలు ఆయన సేవలను కొనియాడుతున్నారు. అంతేకాకుండా బెంగళూరు, స్వగ్రామంలో 50 మందికి పైగా పిల్లలను చదివిస్తూ వాళ్లకు ఆశా జ్యోతిగా నిలబడడమే కాకుండా కరోనా సమయంలో ఎందరో పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులతో పాటు ఆర్థికసాయం చేశారు. అలాగే మండలంలో జర్నలిస్టులకు కూడా నిత్యావసర సరుకులు పంపిణీ చేసి నిజమైన సేవకుడు అనిపించుకున్నారు. స్వంత వ్యాపార పనులను పక్కనపెట్టి గ్రామంలో అన్యాక్రాంతమైన భూములను తిరిగి రైతులకి పంచాలని పోరాటం చేస్తున్న గొప్ప మనసున్న వ్యక్తని గ్రామస్తులు కొనియాడారు. పేద ప్రజల సంక్షేమమే పరమావధిగ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న గొప్ప పాలనకు ఆకర్షితులై పార్టీకి అభిమానిగా మారారు.కృష్ణ ప్రసాద్ రెడ్డి వైసిపి అభిమానిగా ఎంఎల్‌ఎ అనుచరుడుగా ఆయన నిర్వహించే ప్రతి కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొంటూ పలువురిని వైసిపి పార్టీకి ఆకర్షితులను చేస్తున్నారు. ఆయన సేవలో పాలుపంచుకోవాలన్న ముఖ్య ఉద్దేశంతో కృష్ణప్రసాద్ రెడ్డి మండల అభివృద్ధి కోసం తాను కొంత ఆర్థిక సాయం అందించాలనుకున్నట్లు చెప్పారు.

కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

కలెక్టర్‌కు వినతిపత్రం

కోవూరు నియోజక వర్గానికి కూత వేటు దూరంలో ఉన్న కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కె.వి.ఎన్ చక్రధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ కలుజుపై బ్రిడ్జి నిర్మించాలని మూడు గ్రామాలకు చెందిన ప్రజలు రాజకీయ పార్టీలకు అతీతంగా రెండేళ్లుగా చేపట్టినప్పటికీ అధికార యంత్రాంగం స్పందించలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువు కలుజుపై నీరు ఉధృతంగా పారడంతో ఈ మూడు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయన్నారు. ఈ కలుజు నీటి ఉధృతికి సచివాలయ ఉద్యోగి ఒకరు వరదనీటిలో కొట్టుకుపోయి ప్రాణాలను కోల్పోయారన్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందిని జిల్లా అధికార యంత్రాంగం గుర్తించి కోవూరు చెరువు కలుజుపై బ్రిడ్జి నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గండవరపు శేషయ్య, ఎస్. దినేష్‌యాదవ్, బట్టా పెద్దబ్బయ్య, జి.విజయ కుమార్, జి.సురేష్, పలువురు గ్రామప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : చెరువు కలుజువద్ద బ్రిడ్జి నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.బాబు, కాలేషా, రమేష్, సురేంద్ర, మల్లికార్జున్ రెడ్డి, కోమల్లా, ఆనంద్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిఒ నెంబర్ ఒకటిని రద్దు చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జిఒ నెంబర్ ఒకటిని రద్దు చేయాలని సోమవారం సిపిఎం నాయకులు నిరసన తెలిపి జిఒ ప్రతులను దగ్ధ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెంబర్ ఒకటి అనే చీకటి జిఒ తెచ్చి ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు, సభలు ప్రజలు ఉండే చోట వద్దని ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో చేసుకోవాలని చెప్పడం దుర్మార్గమన్నారు. ఇలాంటి ప్రభుత్వ నిరసన కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజాసమస్యలు ప్రజలకు తెలుస్తాయన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ జిఒను రద్దు చేయాలని సిపిఎం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రద్దు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాటకొండ పెంచల నాయుడు, ఎస్‌డి గౌస్‌బాషా, పుట్టం నరసింహులు, చిన్నరామయ్య, గాంధీ తదితరులున్నారు.

పేదల భూములను కాపాడాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

వినతినిస్తున్న రైతుసంఘం నాయకులు

పేదలకు ఇచ్చిన భూములను రక్షించి దౌర్జన్యం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహశీల్దార్ సానా. శ్రీనివాసులు రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని బిజ్జంపల్లి గ్రామ సర్వే నెంబర్లు 375/9, 377/3, 375/1, 375/2లోని భూమిలో లింగమనేని పల్లి గ్రామ పెత్తందారులు దౌర్జన్యంగా, అక్రమంగా శ్మశానం కోసం పేదల పొలాలలో రెండు జేసీబీలతో గట్లు చెదరగొట్టి అక్రమంగా ఆక్రమించే ప్రయత్నాన్ని నిరోధించి రక్షణ కల్పించమని కోరారు. వర్షాభావంతో ఇబ్బందులకు గురై మెట్ట పంటలు వేసి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిములను ఇలా ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమని తక్షణమే చర్యలు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పర్వీన్ భాషా, గ్రామస్తులు, రైతుసంఘం నాయకులు పాల్గొన్నారు.

టిడిపి నేత పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయతీ, కప్పరాళ్ల తిప్ప టిడిపి సానుభూతిపరులు బాణాల డేనియల్ కుమారుడు బాణాల సంజు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై నెల్లూరులోని హాస్పిటల్‌లో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో సోమవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికి వెళ్లి సంజుని పరామర్శించి వారికి ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ టిడిపి ఒక కుటుంబమని కుటుంబలో ఎవరికి ఇబ్బంది కలిగిన పార్టీ అండదండలు వారికి ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేల్లపల్లి సుధీర్, పార్లమెంటు పార్టీ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి రావి విజయ్, రవి, ఆదర్శ్, మనోహర్, సంజయ్, సురేష్, ఎల్.మాధవరావు, నాటకరాని రంగయ్య, సీనయ్య, తిరుపతయ్య, ఎ.కృష్ణ, ఆవుల బాబు తదితరులున్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని ముసునూరు ఇందిరమ్మ కాలనీలో కడు నిరుపేదలైన వారికి సోమవారం 'మీకోసం' స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ రాయపాటి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పట్టణంలోని జర్నలిస్ట్, ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు మామిడాల సాయి కుమార్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈకాలనీ పట్టణానికి దూరంగానే కాకుండా, కడు నిరుపేదలకు నిలయంగా మారిందన్నారు. ఇక్కడి ప్రజలను చూసి మనసు చలించి పోతుందన్నారు. దుర్భరమైన జీవనం గడుపుతున్నారన్నారు. ఇలాంటి వారు పండుగ ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో సహృదయంతో తన పుట్టిన రోజు సందర్భంగా సాయికుమార్ ముందుకు రావడం వారికి పెద్ద ఎత్తున నిత్యావసరాలు అందజేయడం అభినందనీయమన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడారు. కార్యక్రమంలో దాత సాయికుమార్, సంస్థ సభ్యులు ఆవులమంద శ్రీనివాసులు, యశోద, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలోనే మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-కావలి

సమ్మెలో పాల్గొన్న పారిశుధ్య కార్మికులు

సమ్మెబాట పట్టిన మున్సిపల్ కార్మికులతో కమిషనర్ చర్చలు జరిపి సమ్మె విరమిం చినా.. ఓ అధికారి చేసిన నిర్వాకం వల్ల వారు మళ్లీ సమ్మెను కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. సమ్మెలో ఉన్న మున్సిపల్ (ఎఐటియుసి) కార్మికులతో కావలి మున్సిపల్ కమిషనర్ శివారెడ్డి ఆదివారం చర్చలు నిర్వహించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపాలిటీలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలన్నారు. సమ్మెను విరమించకుండానే ప్రజల ఇబ్బందుల దృష్ట్యా, కమిషనర్ విజ్ఞప్తి మేరకు సోమవారం తెల్లవారుజామున కార్మికులు విధులకు హాజరయ్యారు. ఉదయం తమకు మస్టర్ అవసరం లేదని, కమిషనర్ విజ్ఞప్తి మేరకు పనిచేస్తామని తెలిపారు. అయితే అక్కడి శానిటరీ సెక్రటరీ బొడ్డు మహేష్, కమిషనర్ కంటే తానే గొప్పవాడిని, తాను చెప్పినట్లు అందరూ వినాలని వారితో వాగ్వివాదానికి దిగారు. మస్టర్ లేకుండా పనులు చెప్పనని, మీరు వెళ్లిపోవచ్చని కార్మికులకు తెలిపాడు. వీరికి పనులు చెప్పవద్దంటూ సెక్రటరీలను ఆదేశించాడు. ఏదేమైనా మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్‌ను విధుల నుండి తొలగిస్తేనే తాము ఇకపై విధులకు హాజరు అవుతామని కార్మికులు ఖరాఖండిగా తెగేసి చెప్పారు.

సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు ఎపిఎస్‌పిడిసిఎల్ డివిజన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆత్మకూరు ప్రాంత విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం సోమవారం డివిజన్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు, ఇన్‌చార్జ్ ఆర్థిక సభ్యులు కె.రామమోహన్‌రావు, సాంకేతిక సభ్యులు ఎస్.ఎల్ అంజనీ కుమార్, స్వతంత్ర సభ్యులు జి ఈశ్వరమ్మ, ఆత్మకూరు డిఇ జనార్ధన్‌లు విచ్చేశారు. పట్టణంలోని పలువురు వారికి వినతి పత్రాలు అందజేశారు. ఎపి రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 2020 సంవత్సరంలో సంభవించిన తుపాను వల్ల 132 కెవి విద్యుత్ స్తంభాల తీగలు పడిపోయి ఉన్నాయని, విద్యుత్ తీగలు పడిపోవడంతో రైతులకు వ్యవసాయానికి ఆటంకంగా మారిందని తెలిపారు.

ఆయా పోస్టుకు నోటిఫికేషన్

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని తూర్పు గోగులపల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుకు 11వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అంగన్‌వాడీ సూపర్వైజర్ సునీత పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఏమైనా సమాచారం కావాలంటే వెంటనే కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు తాలూకా యూనిట్ వారి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారి ఉదయగిరి తాలూకా అధ్యక్షులు ఎన్.కొండారెడ్డి వారి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశానికి హాజరైన ప్రభుత్వ ఉద్యోగుల సభ్యుల సమక్షంలో తాలూకాలోని 19 పోస్టులకు గానూ 19 నామినేషన్లు వేశారు. ఈ నామినేషన్లను పరిశీలించిన ఎన్నికల అధికారి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆత్మకూర్తాలు ఒక యూనిట్ వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పత్రికా ప్రకటన విడుదల చేశారు. అధ్యక్షులుగా షేక్ ఖాదర్ బాషా(మెడికల్), అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్.రాకేష్(మెడికల్ ఆఫీసర్), సెక్రటరీ బట్రెడ్డి పద్మనాభరెడ్డి(హెచ్‌డబ్ల్యుఒ), ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ శ్రీనివాసులు(ఎఒ), ట్రెజరర్ బి.ప్రసాద్ బాబు(ఎస్ ఎ ట్రెజరీ), వైస్ ప్రెసిడెంట్లు కంటే ప్రసాద్‌బాబు, సిహెచ్ లలిత, ఎ.శివయ్య, కెన్.వి. ప్రతాపరెడ్డి, ఎస్‌కె అబ్దుల్ రవూఫ్, ఎం.చిన్నయ్య, ఎస్.భూదేవి, జాయింట్ సెక్రెటరీ ఐ.సుబ్బారావు, యువ్.నాగరాజు, పి.శ్రీనివాసులు, కే అనురాధ, పి.మమత, సిహెచ్ మహేష్, శివ నరసింహారావులను ఎన్నుకున్నారు.

ప్రమాణస్వీకారం చేస్తున్న ఉద్యోగులు

గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద సోమవారం 35మంది గర్భిణులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్లు వైద్యాధికారిణి డాక్టర్ కల్పన తెలిపారు. రక్త హీనత వల్ల సంభవించే మాతా శిశు మరణాలను అరికట్టాలంటే గర్భం దాల్చిన మొదటి మూడు నెలల లోపు వైద్య సిబ్బందితో నమోదు చేయించుకోవాలని మూడు నెలలు ఆరోగ్య కేంద్రం నుండి అన్ని వైద్యసేవలు అందుతాయన్నారు. మూడు నెలల లోపు గర్భిణులకు కొన్నిసార్లు పిల్లలకు న్యూరల్ ట్యూబ్ డిఫెక్ట్ అనేవి కలుగుతాయని, దానిని అరికట్టాలంటే పోలిక్ యాసిడ్ మాత్రలు వాడాలని, వీటి వల్ల బిడ్డ ఎదుగుదల, ఆరోగ్యంగా ఉంటారన్నారు. నాల్గవ నెల వచ్చిన తర్వాత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తామన్నారు. రక్తం తక్కువగా ఉన్న గర్భిణులకు ఇంజక్షన్లు ఇస్తామని తెలిపారు. గర్భిణులు తప్పక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలం చిరమన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పి.హెచ్.సి వైద్యాధికారిణి పి.రంతున్నీసా బేగం గర్భిణులను పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో పిహెచ్ ఎన్‌వి జ్యోతి, హెచ్ వి సలోమి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి :పిఎం సురక్షిత మాతృత్వ పథకం క్రిందవెంగళరావు నగర్ పి.హెచ్.సి., డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సోమవారం గర్భిణులకు, బాలింతలకు డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ రమ్య వైద్యపరీక్షలు నిర్వహించారు. డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ రమ్య మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని, మాతృ మరణాలు, శిశుమరణాలు లేకుండా చూడడం ఈపథకం ఉద్దేశమని, గర్భిణులకు అనేక వైద్య సలహాలిచ్చారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర రెడ్డి, డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ వారు ఐరన్, పోలిక్, సిరప్‌లు, క్యాల్షియం పంపిణీ చేశారు. పి.హెచ్.సి.కమ్యూనిటీ ఆర్గనైజర్, ప్రసాద్, ఎ.ఎన్.ఎంలు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 156/2021

బిట్వీన్:
సత్తి రామారెడ్డి, తండ్రి: చల్లారెడ్డి, డో.నెం. 4-75, ట్రాన్స్‌ఫార్మర్ వీధి, కొప్పవరం, అనపర్తి మండలం, తూర్పు గోదావరి జిల్లా, పిన్: 533346.
మరియు
షేక్ మౌలాలి, తండ్రి: షేక్ మాలిక్ భాషా, డో.నెం. 20/1011, కొంబదిబ్బ, పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద, ములపేట్, దర్గా మిట్ట, నెల్లూరు జిల్లా, పిన్: 524003.
పై నెంబరు దావా గ్రంధమునకు గాను ప్రతివాది హాజరు నిమిత్తం మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు /నోటీసులు పంపిననూ మీరు ఉద్దేశ్యం పూర్వకంగా సదరు కోర్టు సమన్లు /నోటీసులు త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.19-01-2023 ఉదయం 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేనిఎడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)
టి.వి.వి.రమణమూర్తి,
అడ్వకేట్, దుప్పలపూడి.
సెల్: 96527 36367

డాక్యుమెంటు పోయినది

తరిమెన రేవతి, భర్త లేట్ బ్రహ్మయ్య, డోర్ నెం. 25-2-504, న్యూ మిలటరీ కాలనీ, ఎ.కె.నగర్, నెల్లూరు. నా ఒరిజినల్ రిజిష్టరు **డాక్యుమెంటు నెం.2956/1987.** న్యూ మిలటరీ కాలనీ నుండి వేదాయపాళెం సెంటర్ జెరాక్స్ కొరకు తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంటు ఎవ్వరికైన దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషకం పొందగలరు.
తరిమెన రేవతి, భర్త లేట్ బ్రహ్మయ్య,
డోర్ నెం.25-2-504, న్యూ మిలటరీ కాలనీ,
ఎ.కె.నగర్, నెల్లూరు నగరం. సెల్: **82476 57730**

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 90 of 2020
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Trendset Towers, Ramalingapuram Main Road, Nellore-1 Branch, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. Nuthalapati Srinivasulu and 4 Others ... Opponents
Notice
To,
Opp-1. **Nuthalapati Srinivasulu,** S/o **Subba Rayudu,** Occ: Business. R/o. D.No. 25-2-492, Sai Ram Nagar, Vedayapalem, Nellore City, Nellore Dist.
Opp-2. **Chilukuri Vijaya Lakshmi,** W/o **Lakshmi Reddy,** Occ: Business. R/o D.No. 25-3-62, Lakshmi Narsimha Puram, Podalakur Road Centre, Nellore City, Nellore Dist.
Opp-4. **Nallavadla Yadav Kumar,** S/o **Sanjeeva Reddy,** Occ: Business. R/o D.No. 25-1-1341, 8th Street, Water Tank Down, Podalakur Raod, Nellore City, Nellore Dist.
Opp-5. **Mitnasala Brahmaiah,** S/o **Kotaiah,** Occ: Business. R/o. D.No. 26-10-779, B-Block, Padarupalli, Sundaraiah Colony, Nellore City, Nellore Dist.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎన్.సుధీర్ రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 138 of 2020
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore-1, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. Jangala Sailaja and Others ... Opponents
Notice
To,
Opp-2. **Kanmatha Reddy Raveendra Reddy,** S/o **K.Sudhakar Reddy,** Occ: Senior Asst. National Cadet Corps, Postal Colony, Nellore., R/o D.No. 26-2-1976, Near :- Kamakshamma Temple, Venkat Reddy Nagar, Vedayapalem, Nellore City, Nellore Dist.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది.లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
అరిగెల నాగేంద్రసాయి, బి.ఎ., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NELLORE
(Application for reference of a Dispute)
Dispute.No. 92 of 2020
M/s. Vajrankura Chit Funds Pvt.Ltd., Nellore, rep by its Legal Officer **Md. Gouse Mohiuddin** being authorized person. ... Disputant.
Versus
1. P. Malyadri and Others ... Opponents
Notice
To,
Opp-1.**Pernamitta Malyadri,** S/o **P. Kotaiah,** Occ: Conductor. A.P.S.R.T.C. Nellore-2 Depot. R/o. D.No. 24-4-263, Near :- Chenna Kesava Temple, Santhi Nagar, Batwadipalem, Mulapeta, Nellore City. Nellore Dist.
Opp-2.**Gunji Bala Krishna,** S/o **Gunji Ratnaiah,** R/o Palakonda Village-524343, Chipinapi, Kaluvai Mandal, Nellore Dist.
Opp-4.**Ommina Masthan Prasad,** S/o **Ommina China Masthanaiah,** Occ: Conductor. A.P.S.R.T.C. Nellore-2 Depot. R/o. D.No. 3-72-1, Near :- Two Town Police Station, Main Road, Nawabpeta, Nellore City, Nellore Dist.
పై నెంబరున డిస్ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నా రు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే27-01-2023** దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది.లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
ఎన్.సుధీర్ రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
డిస్ప్యూటెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.